పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు ఆలోచన విరమించుకోవాలి

సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే ఆలోచనను విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనకాపల్లి సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఇవాళ నిండా ముంచి ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేయకుండా రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రయోజనాల్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. పోలవరంపై కేంద్రం పదేపదే అన్యాయం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకుండా చోద్యం చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఎత్తును 135 అడుగులకు తగ్గించి అక్కడ 92 టీఎంసీలే నిల్వ ఉంచడం వల్ల మన రాష్ట్ర ప్రయోజనాలు ఏ రకంగానూ నెరవేరవని స్పష్టం చేశారు. దీనివల్ల ప్రత్యేకించి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు ఘోరంగా దెబ్బతింటాయన్నారు. దీంతో రాజకీయ నాయకులు, ఇంజనీర్లు, నిపుణులంతా 156 అడుగుల ఎత్తు, 196 టీఎంసీల నీటి నిల్వకు పోలవరం ప్రాజెక్టును ప్రతిపాదించారని వివరించారు., కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం ఎత్తు తగ్గిస్తున్నాయని, దీనివల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. కేంద్రం దిగి వచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని పునరుద్ఘాటించారు. ఈ అన్యాయంపై సీఎం జగన్ నోరు మెదవకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో సీఎం సమావేశం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని, ఎత్తు తగ్గించకుండా చర్యలు చేపట్టాలని బాలేపల్లి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మాకిరెడ్డి రామునాయుడు,రాజాన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబాబు, సుబ్బలక్ష్మి, సన్యాసిరావు,పట్టణ కార్యదర్శి వై.ఎన్.భద్రం, కన్నబాబు, సత్తిబాబు,రాజు, వెలుగుల అర్జున్ రావు, దేముడు బాబు, వీరు యాదవ్,సత్యనారాయణ, వీరచారి ,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జి-20 సదస్సుకు సర్వం సిద్ధం

కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: నేడు, రేపు జరిగే జి-20 సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. సోమావారం ఆయన జివిఎంసీ కమిషనర్ పి రాజాబాబు, పోలీసు కమిషనర్ శ్రీ కాంత్ తో కలసి విశాఖ ఎయిర్ పోర్టు నుండి ఎన్ఎడి, మురళీనగర్, 24%ఇ%7 త్రాగు నీరు ప్రాజెక్టు, తాటిచెట్లపాలెం, తెలుగుతల్లి ఫ్లై-ఓవర్, సిరిపురం, ఎయు బస్ స్టాప్, స్మార్ట్ సిటీ ఉడా పార్కు, సీతకొండ వ్యూ పాయింట్, గుడ్లవానిపాలెం, సాగర్ నగర్, ర్యాడిసన్ బ్లూ హెూటల్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరానికి విచ్చేయుచున్న దేశవిదేశీయుల ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసామని, వచ్చిన అతిధులకు లైజనింగ్ అఫీసర్సును ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే వారు ప్రయాణించే మార్గాన్ని జివిఎంసి కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ వహించి సుందరీకరణ పనులు, రోడ్లు, విద్యుత్ ఏర్పాటు చేసారని, వారికి భద్రత ఏర్పాట్లు పోలీసు కమిషనర్ పూర్తి స్థాయిలో సమీక్షిస్తునారని తెలిపారు. అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ అతిధులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ముఖ్యంగా ఎయిర్ పోర్టు నుండి ర్యాడి సన్ బ్లూ హెూటల్ వరకు సుందరీకరణ పనులు రోడ్డు మార్గాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దామని, అతిధులు మురళీనగర్ లోని 24 %ఇ% 7 తాగు నీరు ప్రాజెక్టును సందర్శించనందున అక్కడ ఏర్పాట్లను కలక్టర్, కమిషనర్ తో కలసి పరిశీలించమని, తెలుగుతల్లి ఫ్లై-ఓవర్ వద్ద ఆకర్షణీయమైన పెయింటింగు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయ న్నారు. ఉడా పార్కులో ఫైలాన్ సాగర్ నగర్ "వ్యూ" పాయింట్, గుడ్లవానిపాలెం, సాగర్ నగర్ వరకు సుందరీకరణాన్ని, విద్యుత్ పనులు పూర్తిఆయ్యాయన్నారు. పోలీసు కమిషనర్ మాట్లాడుతూ నగరానికి వచ్చే అతిధులకు ఎటువంటి ట్రాఫిక్ తో పాటూ బద్రతతో కూడిన అన్ని చర్యలూ తీసుకున్నామని, 2500 మంది పోలీసులతో బద్రత ఏర్పాటుచేశామని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దారి పొడుగునా బద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు జనసేన నాయకులు అండ

విశాలాంధ్ర-ఆనందపురం: మండల జనసేన నాయకులు టిడ్లాపు నర్సింగ రావు ఆధ్వర్యంలో ఆనందపురం మండలం గంభీరం గ్రామపంచాయతీ బోయపాలెం గ్రామంలో గత శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో పూతి అచ్చియమ్మ, ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది కుటుంబం మొత్తం నిరాశ్రయులు అవడంవల్ల ఆ కుటుంబానికి భరోసాగా ఆనందపురం జనసేన నాయకులు ఆధ్వర్యంలో కుటుంబానికి రూ.14 వేలు,నగదు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ అధికారం ఉన్న ఎటువంటి సహాయం చేయలేని ఇలాంటి ప్రభుత్వాలకు ప్రజలే ఓట్లు రూపంలో సమాధానం చెప్పాలని తెలిపారు, కానీ అధికారం లేకపోయినా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కష్టకాలంలో ఉన్న వారిని అధికారం లేకపోయినా సరే ఆదుకోవడం జనసేన బాధ్యతని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు,

అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర-పెందుర్తి: శోభకృతు నామ సంవత్సర వసంత నవరాత్రులలో భాగంగా జీవీఎంసీ 97 వార్డు, చినముషిడివాడ, చాణుక్య నగర్ శ్రీ రామాలయంలో శ్రీ నిర్మల నృత్య నికేతన్ విద్యా ర్థులు కూచిపూడి నృత్యాలు ప్రదర్శించి ఆహూతులను మంత్ర ముగ్దులను చేసారు. శ్రీ నిర్మల నృత్య నికేతన్ ప్రిన్సిపల్ డాక్టర్. విజయ జ్యోతి నృత్య దర్శకత్వంలో బాలికల నృత్య ప్రదర్శన ఆద్యంతం వీక్షకులను కట్టిపడేసింది. రామదాసు, అన్నమయ్య కీర్తనలతో పాటు కూచిపూడి నృత్యంశాలు అలరించాయి.

కష్టపడి చదివితే విజయం వరించక తప్పదు

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ పట్టుదల, ఏకాగ్రతతో కష్టపడి చదివితే విజయం వరించక తప్పదని బెహరా విద్యాసంస్థల డైరెక్టర్ డా. బెహరా చైతన్య కొనియాడారు. ఇంజనీరింగ్ కాలేజీలతో మన బెహరా పాలిటెక్నిక్ కాలేజీ పోటీపడటం అలాగే తృతీయ బహుమతి కూడా పొందడం గర్వించదగ్గ విషయమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 24, 25 తేదీలలో ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ వారి సౌజన్యంతో టెక్నికల్ ఫెస్ట్ నిర్వహించింది. దీనిలో భాగంగా ఈపిఐసీ 2023 పేరుతో నిర్వహించిన హార్డ్వేర్ ఎక్స్పో ఫెస్ట్‌లో మొత్తం ఎనిమిది ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు బెహరా పాలిటెక్నిక్ ఇసిఇ విద్యార్థులు కూడా పాల్గొన్నారని తెలిపారు. ఈ హార్డ్వేర్ ఎక్స్పో లో ప్రదర్శించిన 20 ప్రాజెక్టుల కు బెహరా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ కు మూడవ బహుమతి రావడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బాణాల తరుణ్ కుమార్, ప్రిన్సిపాళ్లు సుకన్య, లీలా ప్రసాద్, ఇసిఇ హెచ్ఓడి శ్రీకాంత్ గెలుపొందిన విద్యార్థులు వంశీ, ప్రవీణ్ కుమాల్, సాయి స్వరూప్, పార్టిసిపేట్స్ తేజ, డి. మణికంఠ, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి నాంది : గంటా

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, గణబాబు, మాజీ ఎంపి శత్రుచర్ల విజయరామరాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, తదితరులు దర్శించుకున్నారు. వీరికీ పర్య వేక్షకులు నాయుడు ఘనస్వాగతం పలికారు. తొలుత వీరు కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడా ప్రదక్షణచేశారు. దర్శనానంతరం గంటా విలేఖరులతో మాట్లాడు తూ ప్రభుత్వ పతనానికి, తెదేపా విజయానికి నాంది అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే అందుకు నిదర్శనం అన్నారు. పిడీఫ్, బిజెపి పద్ద ఓట్లన్నీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లే అన్నారు.

ఆత్మవిశ్వాసం తోనే పరీక్షలలో విజయం సాధ్యం : సీఐ జీ. దేముడ బాబు

విశాలాంధ్ర-అరకులోయ: అరకులోయ ఏపీ ఆర్ ఎస్ బాలికల పాఠశాలలో స్థానిక పట్టాసి ఫౌండేషన్ వైస్ చైర్మన్ పట్టాసి దీనవల్లి ఆధ్వర్యంలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్ ,ఎరేజర్ లను స్థానిక సీఐ జీ.దేముడుబాబు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.దేముడు బాబు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, ధైర్యం, సమయపాలన ఈ మూడింటిని ప్రతి విద్యార్థిని నిత్య జీవితంలో అలవర్చుకొని గొప్ప విజేతగా భవిష్యత్తులో స్థిరపడాలని ఈ సందర్భంగా పట్టాసి ఫౌండేషన్ వారి సేవలు ఏజెన్సీ ప్రాంతంలో ఎంతో స్ఫూర్తిని కలిగిస్తున్నా యని, ఆ య ౦ న కొనియాడారు. కోవిడ్ కష్టకాల న మ ౦ య ౦ లో పట్టాసి ఫౌండేషన్ సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అరకు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన మెలకులను అందించారు, ఈ కార్యక్రమంలో బాలికల ఎ పి ఆర్ ప్రిన్సిపల్ ధర్మరాజు , పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పట్టాసి చలపతిరావు నారాయణ, జగ్జీవన్ రావ్, సునీల్ కుమార్ ఎం. సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చారిత్రక ప్రాముఖ్యత కలిగిన భూమి ఆక్రమణ పై సీపీఐ స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో బ్రిటిష్ సమాధులు, గంటం దొర ,మల్లు దొర సమాధులు ఉన్న చారిత్రక కట్టడాల ప్రాంతమైన సర్వే నంబర్ 9లో ఏ.0.46 చారిత్రక ప్రాముఖ్యత కలిగిన భూమి ఆక్రమణ పై సిపిఐ జిల్లా కార్యదర్శి బాలే పల్లి వెంకటరమణ, జిల్లా సహ కార్యదర్శి ఎం. రామునాయుడు, పట్టణ కార్యదర్శి జి. గురుబాబు సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి కి వినతి పత్రం సమర్పించారు .గతంలో నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన ఆక్రమణలపై ఎటువంటి చర్యలు తీసుకో లేదన్నారు. ఈ విషయమే నర్సీపట్నం తాసిల్దార్‌ను అడిగితే హైకోర్టులో పెండింగ్లో ఉందని చెప్పారన్నారు. అయితే హైకోర్టు లో 2011లో ఆక్రమదారుడు వేసిన కేసు హైకోర్టు వారు మూడు నెలలు తాత్కాలిక స్టే విధించడం జరిగిందని కలెక్టర్కు సిపిఐ నాయకులు తెలిపారు. ఆస్టే అప్పటినుంచి ఇప్పటివరకు ఎత్తివేయడానికి రెవెన్యూ పరంగా చారిత్రక ప్రాముఖ్యత కల ఈ భూమిని పరిరక్షించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, కావున జిల్లా కలెక్టర్ స్పందించి ఆక్రమణ తొలగించి భూమిని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు , మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలి : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌతమి శాలి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, వారి సమస్యల పష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారు లకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. 47 ఫిర్యాదులు రాగా వీటిలో ముఖ్యంగా భూతగాదాలు, చీటింగ్ కేసులున్నాయన్నారు.

ఇన్చార్జి తాసిల్దారుగా భీమిలి తాసిల్దార్ ను నియామకంతో ఇబ్బందులు

విశాలాంధ్ర-పద్మనాభం : ప్రధాన అధికారుల కొరతతో సతమతం అవుతున్న మండల ప్రజలు, విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం లో మండల కార్యాలయ ప్రాంగణంలో మండల పరిషత్ ప్రధాన అధికారి ఎంపీడీవో సుమారు 8 నెలలు కావస్తున్న పాత ఎంపీడీవో పదోన్నతిపై వేరే చోటికి బదిలీ అయినా ఇప్పటివరకు కొత్త అధికారిని నియమించకపోవడం వల్ల మండల ప్రజలు సంబంధిత అవసరాల కొరకు వచ్చినవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. గత మూడు నెలలుగా మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో కూడా అదే పరిస్థితి కార్యాలయాల వద్దకు ఫిర్యాదారులు గాని సంబంధిత అవసరాలు ఉన్న వ్యక్తులు గాని ఈ మండలంలో భూములు కొనుగోలు చేసిన ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు గాని తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దారు అందుబాటులో పూర్తిస్థాయిలో ఉండలేకపోవడం ఇన్చార్జి తాసిల్దారుగా భీమిలి తాసిల్దార్ ను నియమించడం వల్ల అతను అత్యవసర మేరకే తప్ప పూర్తిగా అందుబాటులో ఉండటం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు చోట్ల ఒకే వ్యక్తి ఉండటం వల్ల మండలంలోని రెవెన్యూ పనులు నిలిచిపోతున్నాయి. ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడం వల్ల అధికారులను ఇప్పటివరకు నియమించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

హాస్టల్ కాంప్లెక్స్ మరమ్మత్తుల వేగంగా పూర్తి చేయాలి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర-కశింకోట: కశింకోటలో ఉన్న సమగ్ర సంక్షేమ వసతి గృహాల సముదాయానికి చేపట్టిన మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన హాస్టల్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ఈ భవన సముదాయాన్ని మరమ్మతులు, అభివృద్ధి చేయడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద లారెస్ కంపెనీ రూ.50 లక్షలు అందించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీని అభినందించారు. సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ ఎస్టి సంక్షేమ శాఖలు ఉమ్మడిగా నిర్వహిస్తున్న బాలికల వసతి గృహంలో 400 మంది విద్యార్థినిలకు వసతి కల్పించే వీలుందని, ప్రస్తుతం 346 మంది విద్యార్థులు చదువు కుంటున్నారని తెలిపారు. ఇద్దరు హాస్టల్ సంక్షేమ అధికారులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లారెస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సి. నరసింహారావు, హెచ్.ఆర్. రామకృష్ణ, డిడి సోషల్ వెల్ఫేర్ అజయ్ బాబు, డిడి బీసీ వెల్ఫేర్ రాజేశ్వరి, ఏబీసీడబ్ల్యువో సురేష్, సత్యవతి హాస్టల్ వార్డెన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం సిపిఐ మండలి కార్యాలయంలో సోమవారం అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమా వేశానికి పశ్చిమ నియోజకవర్గం నూతన కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ వై రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో ఏఐవైఎఫ్ శనివారం పురుడుపోసుకొని నేటికీ 63 ఏళ్ళు కావస్తుందనీ అప్పటి నుంచి ఈ దేశంలోని యువత సమస్యలపై, ఉపాధి అవకాశాలు కోసం అనేక ఉద్యమాలు చేసి సాధించమని అన్నారు. ఈ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నా పరిశ్రమల్లో స్థానిక యువతకు 70శాతం ఉద్యోగాలు ఇచ్చి తీరాల్సిందే అనీ డిమాండ్ చేశారు. గతంలో గెలిచిన శాసనసభ్యులు ఇచ్చినా హామీలను మరిచి యువతను మోసగించటం దారుణమని అన్నారు. అనంతరం నూతన్ కమిటీ ఎన్నిక. జరగగా అధ్యక్షుడుగా డి. మహేష్, కార్యదర్శిగా దోక్కదా వెంకట రమణ(తిరుపతి), ఉపాధ్యక్షులుగా వి.అనిల్ కుమార్, సహాయ కార్యదర్శిగా ఎన్. క్రాంతితో పాటూ 8 మంది సభ్యులతో మొత్తం 12 మంది తో నియోజక వర్గం కమిటీ ఏర్పాటు జరిగింది.

ఐటీడీఏకు104 అంబులెన్స్‌లు

ప్రారంభించిన కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పిఓ గోపాల్‌కృష్ణ

విశాలాంధ్ర-పాడేరు: స్థానిక ఐటిడిఏ పరిధిలో నూతనంగా మంజూరైన 5,104 అంబులెన్స్‌లు మంజూరయ్యారు. ఈ 104 అంబులెన్స్‌లను సోమవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, పిఓ రోణంకి గోపాలకృష్ణ సంయుక్తంగా ప్రారంభించారు. నూతనంగా ప్రారంభించిన వాటితో ప్రతి మండలానికి రెండు అంబులెన్సులను ప్రభుత్వం సమకూర్చినట్టయిందని అన్నారు. ఈ అంబులెన్స్ లను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైద్యానికి పెద్దపీట వేస్తున్న విషయం సుస్పష్టమని పేర్కొన్నారు. ఈరోజు బడ్జెట్ లో కూడా అత్యధికంగా నిధులు కేటాయించిన పరిస్థితిని కూడా మనం చూస్తున్నామని ఆమె అన్నారు. వైద్య రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని దానికి తగ్గట్టుగానే ఈరోజు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. గతం కంటే ఈ నాలుగేళ్లలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనేక మార్పుల వైద్యరంగంలో తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి సిహెచ్సి లను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా మార్చే ప్రక్రియ కూడా కొనసాగుతుందని పాడేరులోని జిల్లా ఆస్పత్రిగా మార్చిన తర్వాత మేజర్ సర్జరీలన్నీ ఇక్కడే జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడే కాకుండా చింతపల్లిలో కూడా అదే స్థాయిలో సర్జరీలు జరుగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈరోజు ప్రారంభమైన 5 అంబులెన్స్‌తో కలిపి ప్రతి మండలానికి రెండు అంబులెన్స్ లు ఉన్నట్లుగా ఆమె తెలిపారు. గతంలో ఏదైనా ప్రమాదం జరిగితే మనిషి ప్రాణాలకే ముప్పువాటిల్లే పరిస్థితుల నుంచి నేడు కాస్త మెరుగుపడ్డాయని... భవిష్యత్తులో ఇంకా మంచి రోజులు రావాలని ఆకాంక్షించినట్టు తెలిపారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులు ఈ సదా అవకాశాలను సద్వినియోగం చేసుకొని వైద్యంపై శ్రద్ధ చూపాలని కోరారు.అన్ని రంగాలలో గిరిజనులు ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, పాడేరు ఎంపీపీ సొనారి రత్నకుమారి, సర్పంచ్ ఈశ్వరరావు, వైయస్సార్‌సీపీ నాయకులు ఎస్వీ రమణ, కన్నా పాత్రుడు, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బసవన్న దొర తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ మండలాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధర్మశ్రీ

విశాలాంధ్ర-రావికమతం : దివంగత నేత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంజూరు చేసిన రావికమతం మండల పరిషత్తు భవనాన్ని ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తాను శాసనసభ్యులుగా ప్రభుత్వ విప్ గా ఈ భవనాన్ని నేడు ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ అన్నారు. 2008లో ఈ భవనాన్ని మంజూరు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో శాసనసభ్యునిగా పనిచేసి మరల నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే హెూదాలో ఈ భవనాన్ని ప్రారంభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు . మొదటి అంతస్తు పూర్తి అయిన కారణంగా పై అంతస్తు కూడా త్వరితగరిచిన పూర్తి చేయాలని పిఆర్ డి .ఇ ప్రసాద్ ను ఆదేశించారు. స్టేట్ డెవలప్మెంట్ ,మండల పరిషత్తు జనరల్ నిధులు తో సుమారు 70 లక్షలతో పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్నఈ భవనంలో బిక్కు బిక్కు మంటూ ఎప్పుడు ఏ ప్రమాదం ముంచు కొస్తుందొనని అధికారులు భయపడుతూ పనిచేయటం ఆనందించ తగ్గ విశయం అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మక్కా మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో రావికమతం మండల పరిషత్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రెండు అంతస్తులు భవనాన్ని అప్పటి ఎంపీపీ కోట వెంకట రవణమ్మ, ఉపాధ్యక్షులు ముక్కా కృష్ణ వేణి పర్యవేక్షణలో జరిగాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, జడ్పిటిసి తలారి ఆదిమూర్తి , ఎక్స్ జెడ్ పి టి సి గోవిందరావు, వైస్ ఎంపీపీలు రమణ, భవాని ప్రసాదు, తోటకూరపాలెం ఎక్స్ సర్పంచ్ బాబునాయుడు, రావికమతం జడ్పీ హైస్కూల్ చైర్మన్ కోసిరెడ్డి ప్రసాదు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలు చేర్చొద్దు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: బోయ వాల్మీకులను దిష్టి జాబితాలో చేర్చిస్తే సహించేది లేదని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దోన్ను దొర ప్రభుత్వానికి హెచ్చరించారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కేబినెట్లో చేసిన తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు ఉద్యోగ అవకాశాల్లో వంద శాతం రిజర్వేషన్ కలిగిన జీవో నెంబర్ 3 ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన స్పందించని వైసిపి ప్రభుత్వం ,ఇప్పుడు బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి తీర్మానించడం సరికాదన్నారు. దీనిపై గిరిజన ఎమ్మెల్యేలు తమ వైఖరిని స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తీర్మానాన్ని రద్దు చేయకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి గిరిజనులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు టి సుబ్బారావు, జిల్లా నాయకుడు కే సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

గీతం సివిల్ విద్యార్థుల 'నిర్మాణ్ ఉత్సవం'

విశాలాంధ్ర-మధురవాడ: సివిల్ ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న సరికొత్త మార్పు లపై అవగాహన కల్పించడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "నిర్మాణ్ ఉత్సవం" పేరిట యువజనత్సవాన్ని సోమవారం నిర్వహించారు. నగరంలోని వివిధ కళాశాలల నుంచి పెద్ద ఎత్తున సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు. స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఆర్య ముఖ్యఅతిధిగా హాజరై ఈ ఉత్సవాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా గీతం కేంపస్ లైఫ్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ మౌలిక సధుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వాలు పెద్ద ఎత్తున దృష్టి సారిస్తున్న నేపధ్యంలో సివిల్ ఇంజనీరింగ్ నిపుణులకు డిమాండ్ ఏర్పడుతోందని పేర్కొన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ సివిల్ ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అలాగే సరికొత్త ఆలోచనల ద్వారా ఈ రంగంలో ఎదగాలని పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, విభాగం అధిపతి డాక్టర్ డి.ముకుంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు వంతెనల నిర్మాణంలో పాటించాల్సిన మెలకువలు, భవన నమూనాల తయారీ, సివిల్ ఇంజనీరింగ్ పై క్విజ్ పోటీలు, వర్క్‌షాప్‌లు రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు.

సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర -యస్. రాయవరం :మండలంలోని కొరుప్రోలు గ్రామంలో నూతన సచివాలయం భవనం ను పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతులు మీదుగా ప్రారంభించారు. సోమవారం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ భవనం ను నిర్మించారు. ఈ భవనం ప్రారంభించి ఆఫీసు గదులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కె. లక్ష్మీ, ఎంపిడిఓ రామచంద్రమూర్తి, ఈవోపిఆర్డీ సత్యనారాయణ, మండల పరిషత్ ఇంజనీర్ దుర్గశంకర్, పిఎసిఎస్ అధ్యక్షుడు రామచంద్రరాజు, మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్,కొత్త రేవుపోలవరం సర్పంచ్ మల్లే లోవరాజు, వైసీపీ నాయకులు మాతా గురునాథరావు, రాజా రమేష్, కోరా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



విశాలాంధ్ర-ముంచింగిపుట్టు: ముంచింగిపుట్టు మండలం సిఐటియు మండల కార్యదర్శి కె శంకర్రావు వచ్చేనెల 5న చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ కేంద్రము లో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ లక్ష మందితో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న మహా ధర్నా ను జయప్రదం చేయాలన్నారు,కార్మిక ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరుతూ అందరికీ నిరుద్యోగా సమస్య పరిష్కారం చేయాలన్నారు, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 లు పెన్షన్ 10,000 ఇవ్వాలని లేబర్ కోడ్ రద్దు చేయాలి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ స్ స్కీం వర్కర్లు డయల్ వెజ్ కంటెం జంట్ ఉద్యోగుల కార్మికుల రెబలైజేషన్ సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ పునరుద్ధరణ చేయాలన్నారు,కనీస మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలి, కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో రైతు రుణమాఫీ చేయాలి విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో రెండు లక్షల కోట్లకు పెంచాలి పట్టణాలకు విస్తరింప చేయాలి, కుటుంబానికి 200 రోజులు పని 600 రూపాయలు ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి భరోసా పరిహారాలు ఇవ్వాలి, నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలి ప్రజా పంపిణీ కి రూ 3 లక్షల కోట్లు కేటాయిం 14 రకాల సరుకులు సబ్సిడీ ధరలలో అందించాలి వివిధ సమస్యలపై ధర్నా చేపడుతున్నామనిఅందరూ దీనికి సహకరించాలని ఆయన అన్నారు కార్యక్రమం ఈ కార్యక్రమానికి ఎన్ రాజు ఎం.శంకర్ సోనియా ఈశ్వరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ప్రత్యామ్నాయ పంటలవైపు ప్రోత్సాహం



కలక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-ఏఎస్ఆర్ జిల్లా: జిల్లాలో గంజాయి సాగు పూర్తిగా నిర్మూలించే దిశలో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. అందులో బాగంగా గంజాయి సాగుకు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించి గతంలో గంజాయి సాగు చేసిన రైతులను ప్రత్యామ్నాయ పంటల ద్వారా ఆర్థికంగా లబ్ది చేకూర్చటానికి ప్రణాలికలు సిద్ధం చేస్తున్నారు. సోమవారం కలక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి సతీష్ కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండలంలో గ్రామం ప్రాతిపదికన లబ్దిదారు పేరు వేయదలచిన పంట, విస్తీర్ణం తదితర వివరాలతో కార్యా చరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, డ్వామా ఎపిడిలు పోలీస్ సహకారంతో కమిటీగా ఏర్పడి సంతకాలు చేసి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. పెద్ద మండలాలలో కనీసం కోటి రూపాయలు, చిన్న మండలాలలో రూ. 50 లక్షలకు తక్కువ కాకుండా ప్రతిపాదించాలన్నారు. వర్షా కాలం ప్రారంభం కానున్నందున వచ్చే నెల 10వ తేదీలోగా ప్రతిపాదనలు పంపాలని పంపాలని సూచించారు. ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ, వివిధ అంచనాల ప్రకారం సుమారు 13 వేల ఎకరాలలో గంజాయి సాగు ఉండవచ్చుని, 50శాతం పైగా సాగు ను అందరి సహ కారంతో పోలీస్‌శాఖ నాశనం చేశామన్నారు. పీఓరోణంకి గోపాల కృష్ణ మాట్లాడుతూ, సీజన్ ప్రారంభం నుండే ఈ కార్యక్ర మాలు చేపట్టాలని, సీజన్ దాటితే ఉపయోగం ఉండదని, అదేవిధంగా సుమారు లక్ష పైగా ఎకరాలకు అటవీ హక్కులు కల్పించామని, వారిని కూడా ఈ పథకం క్రింద లబ్ధికల్పించాలని కోరారు. ఈ జూమ్ సమావేశంలో కలక్టరే ట్ నుండి శిక్షణా కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, మండలాల నుండి జిల్లా వ్యవసాయాదికారి బి.ఎస్.ఎస్. నంద్, జిల్లా ఉద్యానాదికారి రమేష్ కుమార్, డ్వామా పిడి రమేష్ రామన్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, ఎపిఓలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా రూ.53.06కోట్లు పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట: వైఎస్ఆర్ ఆసరా నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లోని 6,578 గ్రూపులకుగాను 68,178మంది సభ్యులకు రూ.53.06కోట్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. 3వ విడత వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ ఆవరణలో నిర్వహించారు. మూడు వడతల్లో వైఎస్ఆర్ ఆసరా రూ.159.08కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా మహిళల కోసం సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. గత 6ఏళ్లుగా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.200కోట్లతో ఇంటింటికి కుళాయి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఆసుపత్రులు నిర్మించామని తెలిపారు. రానున్న ఎన్నికల నేపధ్యంలో బూటకపు మాటలు చెప్పే వారు చాలా మంది వస్తారని, వారి మాటలు నమ్మి మోస పోవద్దని తెలిపారు. రూ.53.06 కోట్లు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఇసరపు పార్వతి, జడ్పీటీసీ లంకా సూర్య నారాయణ, పలువురు మ ౦ హి ళ లు పాల్గొన్నారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

ఆర్.సి. నెం. 11021/16/2023 (E-2027953), తేది. 25-03-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ దాట్ల సాంబశివ వెంకట నరసింహరాజు, అయ్యన్నపాలెం గ్రామం, విశాఖపట్నం జిల్లా, సబ్బవరం మండలం నందలి సర్వే సంఖ్య 91/2, 91/2A, 91/2B మొత్తం ఎకరములు 20.9956 సెంట్లు గల భూమిని లే అవుట్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం.11021/16/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లే అవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

తిరుమల ఔన్నత్యాన్ని దెబ్బతీస్తున్న వైసీపీ

బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : వైసీపీ పాలనలో శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రుతను వైసిపి ప్రభుత్వం మంట గెలిపిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పై విరుచుకుపడ్డారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలు నుండి తిరుమలలో అనేకమైన అపపవిత్ర కార్యక్రమాలు జరిగాయని ముందుగా అన్యమత ప్రచారాలుకు అవకాశం ఇవ్వడం మద్యం , మాంసం, గంజాయి వంటి పదార్థాలను అనుమతించడం పర్యవేక్షణ లేకపోవడంతో ఇటువంటి దోపిడీదారులకు తిరుమల అడ్డగా మారడం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులను అచంచల విశ్వాసంతో ఉన్న ప్రజలను నమ్మకం పోయే విధంగా వైసీపీ పాలన తీసుకువచ్చిందని మండిపడ్డారు. అలిపిరి వద్ద తిరుమలకు వెళ్లే భక్తులపై అనేక ఆంక్షలతో గంటల తరబడి ఇంటిలిజెంట్ అధికారులు తనిఖీలు పేరుతో సామాన్య భక్తులు తనిఖీ చేసి వాటర్ బాటిల్ తో సహా క్షుణ్ణంగా పరిశీలన చేసే తిరుమలకు పంపిన పోలీసులకు గంజాయి, మాసం ,మద్యం కనిపిం చలేదా? అని నాగ జగదీష్ ప్రశ్నించారు. ఒకప్పుడు బియ్యాన్ని దేశం మొత్తానికి ఎగుమతి చేసిన ఆంధ్రప్రదేశ్ ను జగన్ రెడ్డి పాలనలో మాదకద్రవ్యాల రవాణాకు నిలయంగా మారిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయ ప్రాంతాల్లో ఉద్యోగం లేక నిరుద్యోగ యువత అద్దదారులు తొక్కుతూ ఆర్థిక వనరుల కోసం గంజాయి, మాదకద్రవ్యాలను సప్లై ఏజెంటుగా మారుతున్నారని అన్నారు. ఇప్పటికే తిరుపతి నగరం గంజాయి వనంగా మారిపోయిందని ఎక్కడ చూసినా యువతు గంజాయిని సేవిస్తూ దొరుకుతున్నారని ఇప్పుడు తిరుమల వరకు గంజాయి వస్తుందని గంజాయి, మద్యం,మాంసం, అక్రమ దారులను అరికట్టేలా టీటీడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో బీసీ సెల్ అధికార ప్రతినిధి పెంటకోట లోవకృష్ణ ,పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరం నడిబొడ్డున భారీ భూ దోపిడి

- విశాఖ ఎంపీకి 3వేల కోట్ల భూమి ధారాదత్తం

- జనసేన కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విశాఖ నగరం నడిబొడ్డున మూడు వేల కోట్ల రూపాయల విలువచేసే భారీ కుంభకోణానికి తెరలేచింది. క్రైస్తవ మత సంస్థకు బ్రిటీష్ ప్రభుత్వం కానుక ఇచ్చిన సిరిపురం లోని అత్యంత విలువైన సి బి సి ఎన్ సి భూములను ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ బృందానికి కట్టబెట్టిందని 22 వార్డు జనసేన కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ ఆరోపించారు సోమవారం పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ భూమిపై క్రైస్తవ సంస్థల మధ్య విభేదాలు, కేసులున్నప్పటికీ లెక్క చేయకుండా పాలక పక్ష పెద్దలు జీవీఎంసీ అధికారుల ద్వారా వాయువేగంతో ఫైలు కదిలించి 63 కోట్ల రూపాయల టిడిఆర్ను ఇచ్చేశారన్నారు. అంతటితో ఆగకుండా క్రింది స్థాయి ప్లానింగ్ అధికారులు ఎన్ని క్వెరీలు వేసినా పట్టించు కోకుండా వారం రోజుల వ్యవధిలో ఫైలును ఆమోదించేందుకు మున్సిపల్ కమిషనర్ లాగిన్ కి పంపించేశారని, ఈ ఫైల్ ఆమోదం కాకుండానే ఆదివారం హడావుడిగా శంకుస్థాపన జరిగిపోవటం మరో విచిత్రం అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా టిడిఆర్ మంజూరు చేయటం, వక్కనే ఉన్న మూడు వేల గజాల సాంఘిక సంక్షేమ శాఖ స్థలాన్ని ఆక్రమించడం, మైనింగ్ శాఖ అధికారులకు తెలియజేయకుండా అనుమతులు లేకుండా మైనింగ్ చేయటం, రహదారి లేకుండానే రహదారి ఉన్నట్టు చూపించి ప్లాన్ సమర్పించడం, వీటన్నిటికీ మించి ఆ భూమిపై హక్కు ఎలా వచ్చిందో తెలియజేయకపోవడం వంటి ఎన్నో అభ్యంతరాలు ఉండగా పనులు ప్రారంభించడం, అధికారులు మౌనంగా వుండడం అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. గత 15 రోజులుగా అధికారులు, నగరంలోని ప్రజాప్రతి నిధులు జీ 20 పనుల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతుండగా మరోవైపు అత్యంత విలువైన వివాదాస్పద భూము లకు సంబంధించిన ఈ ఫైలు కింది స్థాయిలో ఆమోదం పొందటం అనుమానాస్పదంగా మారిందన్నారు. ఇందులో 27 అంతస్తులు నిర్మించేందుకు ప్లాన్ పెట్టడం, కింది స్థాయి అధికారులు గుడ్డిగా దాన్ని కమిషనర్ లాగిన్ వరకు పంపించడం ప్రభుత్వ పెద్దల ప్రమేయాన్ని తెలియజేస్తోందన్నారు. ఈ భూములకు సంబంధించి హక్కుదారులుగా పేర్కొన్న 18 సంస్థలకు విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు ఇప్పటివరకు ఎటువంటి లిఖిత పూర్వక ఒప్పందం బహిర్గతం కాలేదన్నారు. అయినప్పటికీ ఆయనే నిన్న నగరంలోని ప్రముఖుల అందరిని ఆహ్వానించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారని, రేరా అనుమతులు లేకుండా మార్కెటింగ్ చేయకూడదన్నారు. ఎయిర్ పోర్టు అనుమతులు గాని ఫైర్ సేఫ్టీ అనుమతులు గాని, పర్యావరణ అనుమతులు గాని తీసుకొన్న దాఖలాలు కనిపించలేదన్నారు. విశాఖలో భూములను పరిరక్షిస్తామంటూ వేలమందితో ఉద్యమం చేసి అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవక్క హైగ్రీవ భూములను, మరోపక్క దశపల్ల భూములను , ఇంకోవైపు రేడియంట్ భూములను, ఇప్పుడు తాజాగా సి బి సి ఎన్ సి భూములను ప్రైవేట్ పరం చేసేసిందని, వీటన్నింటి విలువ పదివేల కోట్ల రూపాయలకు పైనే ఉంటుందన్నారు. ప్లాన్ ఆమోదంలో పేర్కొన్న షార్ట్ ఫాల్స్ అన్నింటికీ సంతృప్తికరమైన డాక్యుమెంట్లు సమర్పించే అంతవరకు ప్లాన్ ఆమోదాన్ని నిలిపివేయాలన్నారు. అనుమతులు లేకుండా స్థలంలో జరిగే పనులు తక్షణమే ఆపేయాలని, లేనిపక్షంలో ప్రజా పోరాటానికి న్యాయ పోరాటానికి సిద్ధమని తెలియజేస్తున్నాం అన్నారు.

పోషణ పక్వాడ్ పథకాన్ని సద్వినియోగ పరుచుకోండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: పోషణ్ పక్వాడ్ ద్వారా అందించే పదార్థాలు తీసుకోవడం వలన గర్భిణీలు బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని పోషణ్ పక్వాడ్ పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఎం ఎల్ హెచ్ వి ఎం సురేష్ కుమార్ పేర్కొన్నారు. చిన్న మట్టపల్లి పంచాయతీ సర్కిల్ కి చెందిన అంగన్ వాడి టీచర్స్ ఆధ్వర్యంలో చిన్నమట్టపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.వీరినుద్దేశించి సచివాలయ ఏ.ఎన్.యం కే.భీమమ్మ మాట్లాడుతూ పో షణ్ పక్వాడ్ పథకం ద్వారా అందించే వైయస్ఆర్ కిట్,మల్టిగ్రేడ్ ఆట, రాగిపిండి, బెల్లం, ఖర్జూరం, చిక్కిపాలు,గుడ్డు తీసుకోవాలని, ప్రతీ రోజు అంగన్ వాడి కేంద్రాల్లో పెట్టే మధ్యాహ్నం భోజనం తప్పకుండా తినాలని సూచించారు..ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యన్.రంగమ్మ, పి.పుస్పవతి, సరోజిని, సునీత, పి.లక్ష్మి,రోజా, రామలక్ష్మి, అనూష,లక్ష్మి, యన్. బజారమ్మ, రాములమ్మ,యస్.రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాకుట్స్క్ లో క్లైమేట్ చేంజ్ అండ్ పెర్మాఫ్రాస్ట్ థావింగ్ పై సదస్సు

విశాలాంధ్ర-విశాఖ సిటీ: మార్చి 22-24 తేదీలలో యాకుట్స్క్లో జరిగిన వాతావరణ మార్పు, శాశ్వత మంచు ద్రవీభవన పరిశోధన మరియు శిక్షణా సదస్సులో పాల్గొన్నవారు శాశ్వత మంచు యొక్క సహజ మరియు సాంకేతిక వ్యవస్థల స్థిరత్వానికి సంబంధించిన సమస్యలను చర్చించారు. 2021-2023లో ఆర్కిటిక్ కౌన్సిల్కు రష్యా అధ్యక్షుడిగా ఉన్న ఈవెంట్లలో భాగంగా ఈ సమావేశం జరిగింది, వీటిని రోస్కాంగ్రెస్ ఫౌండేషన్ నిర్వహిస్తుంది. ఆర్కిటిక్ కౌన్సిల్ యొక్క మా ఛైర్మన్ యొక్క ముఖ్య అంశాలలో ఒకటి వాతావరణ ఎజెండా. క్లిష్ట భౌగోళిక రాజకీయ పరిస్థితి ఉన్నప్పటికీ, వాతావరణం, ఓజోన్ పొర మరియు శాశ్వత మంచు స్థితి గురించి మనం మరచిపోలేము. ఇవి ప్రపంచ, సుప్రా-రాజకీయ సమస్యలు, ఇవి యాకుటియా మరియు రష్యన్ ఫార్ ఈస్ట్ యొక్క ఆర్థిక అభివృద్ధికి మాత్రమే కాకుండా, మొత్తం గ్రహం మీద ఉన్న పరిస్థితికి కూడా పరిష్కరించబడాలి. పెర్మాఫ్రాస్ట్ యొక్క క్షీణత మరియు అధిక మొత్తంలో గ్రీన్హౌస్ వాయువులు ఇప్పటికే ఉష్ణోగ్రతల పెరుగుదలకు మరియు ప్రపంచ మహాసముద్రం స్థాయి పెరుగుదలకు దారితీశాయి అనే అంశాలను ఈ సదస్సులో చర్చించారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ప్రభుత్వ స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-కే కోటపాడు : సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ స్థానిక సబ్ రిజిస్టర్ బంగారి వెంకటేశ్వరరావు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు సోమవారం వినతిపత్రం అందించారు. దేవరపల్లి, కె కోటపాడు మండలాలకు సేవలు అందిస్తున్న సబ్ రిజిస్టర్ కార్యాలయం కొన్ని దశాబ్దాల నుండి అద్దె భవనంలోనే కొనసాగుతుంది. కార్యాలయానికి సొంతస్థలం సమకూర్చి భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉప ముఖ్యమంత్రి బూడి సబ్ రిజిస్టర్ కు హామీ ఇచ్చారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిఈఓ సలీం



విశాలాంధ్ర -డుంబ్రిగూడ: వచ్చేనెల 3 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా స్థానిక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను అల్లూరి జిల్లా డీఈవో సలీం సోమవారం సందర్శించి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాలపై పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎటు వంటి ఆటంకం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించడంతో పాటు పగడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : సిటూ



విశాలాంధ్ర-అరకులోయ: ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం విజయ వంతం చేయాలని స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో సోమ వారం చలో ఢిల్లీ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పి బాలదేవ్ మాట్లాడుతూ కనీస వేతనం నెలకు 26,000 కనీస పెన్షన్ 10000 ఇవ్వాలి, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పర్మినెంట్ చేయాలి, కనీసం మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలి కేరళ తరహా రైతు రుణమాఫీ చేయాలి, విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలి, ఎరువుల సబ్సిడీని పెంచాలి, ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో 2 లక్షల కోట్లకు పెంచాలి పట్టణాలకు విస్తరింప చేయాలి, కుటుంబా నికి రెండు వందల పని రోజులు 600 కనీస వేతనం ఇవ్వాలి,లి కేంద్ర ప్రభుత్వం కవులు రైతులను గుర్తించి భరోసా పరిహారాలు ఇవ్వాలిలినిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి ప్రజా పంపిణీ రూ 3 లక్షల కోట్లు కేటాయించి ,14 రకాల సరుకులు సబ్సిడీ ధరలతో అందించాలి, ప్రభుత్వ రంగసంస్థల ప్రవేటికలను ఆపాలి మోని టైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలి, అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవం తంగా అమలు చేయాలని సిటూ పిలిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అరకువేలి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ప్రభుదాస్ జె భగత్ రామ్ నాయకులు రాజు కొండలరావు జోషి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు చలో ఢిల్లీ గోడ పత్రికను ఆవిష్కరించారు.

క్షయ నిర్ధారణ పరీక్షలు పక్కాగా నిర్వహించాలి : కలెక్టర్ సుమిత్‌కుమార్

విశాలాంధ్ర- హుకుం పేట: క్షయ నిర్ధారణ పరీక్షలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. మండలం లోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఐ సి ఎం ఆర్, గీతం మెడికల్ కళాశాల సంయుక్తం గా వితరణ చేసిన రు. 7లక్షల విలువైన క్షయ నిర్ధారణ యంత్ర పరికరాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ రోగులకు మెరుగైన వైద్యం పోషకాహారం అందించాలని సూచించారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ టి విశ్వేశ్వర్ నాయుడు మాట్లడుతూ ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుండి హుకుంపేట , పాడేరు, జి.మాడుగుల మండలాల్లో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో గీతం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్యలక్ష్మి , డాక్టర్ గాయత్రి సాయికుమార్, డాక్టర్ శాంతి, ఎన్ టి ఎస్ సదానంద, అనిల్, స్థానిక పిహెచ్ సి వైద్యాధికారిణి డా"గీత, టీ బి సూపర్వైజర్ సదానందం, పిహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర- హుకుం పేట: పశువులకు అంటు వ్యాధులు, గాలికుంటు వ్యాధులు సోకకుండా ఉండే విధంగా పాడి రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఎనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ కే సింహాచలం ఆధ్వర్యంలో సోమవారం మండలం లో ని పాతకోట పంచాయితీ కేంద్రా %శీ%తో పాటు, పనసపుటు, పాలెం, దిగ్గరు డి, చింతలవీధి, సోడా, బోడ్డపుటు, మంగలిమామిడి, మర్రిపాలెం తదితర గ్రామల్లో ఎఫ్ ఎం డి వ్యాక్సినేషన్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూగజీవులకు వైద్యా బిరం ఏర్పాటు చేసి 1350 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని అన్నారు.ఈ నేపథ్యంలో ఆయ గ్రామల్లో పశువ్యాధులు రాకుండా ఉండుటకు ముందస్తుగా తీసుకోవల్సిన జాగ్రత్తలపై స్థానిక గిరి రైతులకు అవగాహన కల్పించా రు. ఆయా కాలంలో గ్రామల్లో పశు వులకు అంటు వ్యాధులు ప్రబలే అ వకాశం ఉందని గిరిజన రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పశువులకు ఎలాంటి వ్యాధి లక్షణాలు కలిగిన వ్యాధులు సోకిన సరే స్థానిక సచివాలయ ఏ హెచ్ ఏలకు సమాచారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల ఏ హెచ్ ఏ లు కే అనోకుబాబు, ఎం ప్రేమమల్లి, బి ప్రమీల, ఆర్ బ్యులా, కే లైకోన్, పి అనిల్ కుమార్, కే చంద్రకళ, జి పరుశురాం ,జి నూకరాజు, బి శైలజ ,ఓ సుజాత, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్.వి పాలెం లో పౌష్టికాహార వారోత్సవాలు

విశాలాంధ్ర-భీమిలి: ఆనందపురం మండలం లోడగలవాని పాలెం అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ లోడగల రమణ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి మహిళ తీసుకోవాలన్నారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆకుకూరలు, రాగిజావ ను తీసుకోవాలన్నారు.తక్కువ ఖర్చుతో దొరికే కాయగూరలు, బెల్లం ఉండలు రాగి పిండిలో ఎక్కువ పోషకాలు ఉంటాయ న్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పి వి.వి రత్నం మాట్లాడుతూ పౌష్టికాహారం పై అవగాహన పెంచాలన్నారు . బలమైన ఆహారం తీసుకుంటే పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనురాధ, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ స్లీప్ డే సందర్భంగా సెంచురీ మ్యాట్రెస్ సర్వే వెల్లడి

విశాలాంధ్ర-విశాఖ సిటీ: భారతీయులు నిద్ర నాణ్యత యొక్క ప్రాముఖ్యతను ఎలా గ్రహిస్తారో అంచనా వేయడానికి, భారతదేశం లోని ప్రముఖ మ్యాట్రెస్ బ్రాండ్, సెంచురీ మ్యాట్రెస్ వరల్డ్ స్లీప్ డే సందర్భంగా సమగ్ర సర్వేను నిర్వహించింది. 2023 ప్రపంచ నిద్ర దినోత్సవం యొక్క ఉద్దేశ్యం 'ఆరోగ్యానికి నిద్ర చాలా అవసరం'. 70 శాతం మంది వివాహితులు/జంటలు తమ భాగస్వామి గురక వలన బాధపడుతున్నారని సర్వే వెల్లడించింది. ఇండియా యొక్క స్లీప్ స్కోర్ కార్డ్ సర్వే ప్రకారం, 10 జంటలలో 7 జంటలు గురక కారణంగా ఒకే రాత్రి నిద్ర సైకిల్లో కనీసం ఒక్కసారైనా తమ భాగస్వాములను నిద్రలేపినట్లు తెలిపారు. 10 జంటలలో 7 మంది తమ భాగస్వామి యొక్క గురకను కూడా రికార్డ్ చేశారు మరియు 32 శాతం వివాహిత జంటలు తమ భాగస్వామి గురక మోటారు సైకిల్ శబ్దాన్ని పోలి ఉంటుందని భావిస్తున్నారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, జైపూర్, విశాఖపట్నం, భువనేశ్వర్, పాట్నా మరియు గౌహతి నుండి 27 నుండి 50 సంవత్సరాల వయస్సు గల 2700 కంటే ఎక్కువ మంది ప్రతివాదుల మధ్య ఇండియా యొక్క స్లీప్ స్కోర్ కార్డ్ సర్వే నిర్వహించబడింది.

జగన్ ఆ మాట అని ఉంటే 2014లోనే సీఎం అయ్యేవారు

వైయస్సార్ ఆసరా మూడో విడత సంబరాలలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



విశాలాంధ్ర-పాడేరు: డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తాం అనే హామీ ని 2014లో వైయస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి ఉండుంటే ఆనాడే ఆయన ముఖ్యమంత్రి అయి ఉండేవారని స్థానిక ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరులో శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆధ్యాత్మిక కేంద్రంలో సోమవారం వై ఎస్ ఆర్ ఆసరా మూడో విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి అది సాధ్యం కాదన్న విషయాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేసినా ఆయనను నమ్మలేదని ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి , విజన్ ఉన్న నాయకుడు అని ప్రజలంతా నారా చంద్రబాబు నాయుడుని గతంలో గెలిపించారారన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత డ్వాక్రా మహిళలని అత్యంత ఘోరంగా మోసం చేశారని స్పష్టం చేశారు. ఒక్క పాడేరు మండలానికి రూ. 82 లక్షలు వరకు రావడం జరిగిందని అన్నారు.వైయస్సార్ ఆసరా ద్వారా వస్తున్న డబ్బులతో డ్వాక్రా సంఘాల సభ్యులంతా కూడా మేకల కొనుక్కోవడం గాని చిన్న చిన్న పిండి మిల్లులు కొనుగోలు చేసుకొని ఆర్థికంగా పురోభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, పాడేరు ఎంపీపీ సొనారి రత్నకుమారి, సర్పంచ్ రాంబాబు,ఈశ్వరరావు, వైయస్సార్సీపీ నాయకులు ఎస్వీ రమణ, కన్నా పాత్రుడు, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బసవన్న దొర, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ప్రాముఖ్యత పై అవగాహన

విశాలాంధ్ర-చోద వరం : చిరుధాన్యాల ప్రాము ఖ్యత, సమగ్ర ఆరోగ్యం నకు అవి ఏ విధంగా ఉపయోగవడతా యనేది అంగన్ వాడి సూపర్వైజర్ డి.శ్రీదేవి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. సమగ్ర శిశు సంక్షేమ అభివృద్ధి పథకం (ఐ.సి.డి.ఎస్.) రావికమతం ప్రాజెక్ట్ పరిధిలో గల గవరవరం సెక్టార్ లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21 నుండి మే 4 వరకు నిర్వహిస్తున్న పోషణ పక్షోత్సవాలులో భాగంగా లక్కవరం అంగన్వాడీ కేంద్రంలో సోమవారం చిరుధాన్యాలు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమ0 నిర్వ హించారు. గ్రామాల్లో చౌకగా దొరికే గంట్లు, చోళ్ళు, అవిసెగింజలు, రాగులు తదితర చిరు ధాన్యాల వాడకంతో శరీరంలో రక్తం శుద్ధి చేసి, సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని తెలిపారు. ముఖ్యంగా బాలింతలు, గర్భిణీలు అత్యధిక శక్తి కలిగిన ఆహార అలవాట్లు తో బాటు చిరుధాన్యాలను వాడి అధిక రక్త పుష్టిపొందాలని సూచించారు. కార్యక్రమంలో లక్కవరం సర్పంచ్ శీర0రెడ్డి దేముడమ్మ, వై.సి.పి.నాయకులు శీ ర0రెడ్డి వెంకట రమణ (శ్రీను), అంగన్వాడి కార్యకర్తలు కె.సరస్వతి, వి.పార్వతి, సూర్యకాంతం, ఏ.ఎన్.ఎం.లు పద్మ, ఝాన్సీ, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశిష్టమైనది కళా సేవాపీఠం పురస్కారం

ఎమ్మెల్యే గణబాబు

విశాలాంధ్ర-గోపాలపట్నం: కళాకారులకు మంచి గుర్తింపు ఇవ్వాలని, కళాకారులను ప్రోత్సహించాలన్న మంచి ఉద్దేశంతో గోపాలపట్నంలో గోపాలపట్నం కళా సేవాపీఠం పెట్టి అందరికీ సేవలను అందించాలన్నది ఆలోచన అందరికీ రాదు. అలాంటి ఆలోచనతో ముందుకు వచ్చిన ఈ పీఠం సభ్యులు ఎంతైనా అభినందనీయులని , ఎన్నో సంస్థలు ఉన్నప్పటికీ కళా సేవా పీఠం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని బయట వారి నుండి ఎలాంటి సహాయ సహకారాలు లేకుండా తమ సొంత నిధులతో మంచి మనసుతో కార్యక్రమాలు నిర్వహించడం, ఈ ప్రాంతానికి గర్వకారణమని అలాంటి పురస్కారం ఎంతో విశిష్టమైనదని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. గోపాలపట్నం కళా సేవా పీఠం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి. జి. వి .ఆర్ నాయుడు(గణబాబు) విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళా సేవా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు ప్రసంగిస్తూ సంస్థను ప్రారంభించి ఏడు సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఈ ఉగాది పురస్కారాలతో సాంప్రదాయ కలలో విశిష్ట సేవలు అందించిన వారికి గౌరవించడంతోపాటు, విద్యార్థి దశలో ఉన్నటువంటి ఔత్సిక కళాకారులను ప్రోత్సహించడం మా ప్రధాన ఉద్దేశంతో కళా సేవా పీఠం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. అధ్యక్షులు గోరకల రామదాసు మాట్లాడుతూ చిత్రకళలో ఎంతో నైపుణ్యం కలిగి ఎన్నో అవార్డులు, పురస్కారాలు పొందిన పిట్ట జాకబ్ రాజు మాస్టారు ఫైన్ ఆర్ట్స్(పెయింటింగ్) నందు విశిష్ట సేవలు అందిస్తూ ఎంతోమందిని ఉత్తమ చిత్రకారులుగా తీర్చిదిద్దునందుకు గాను, అమెరికన్ యూనివర్సిటీ అండ్ యునైటెడ్ నేషనల్ గ్లోబల్ పీస్ వారు ప్రతి ఏటా సాంస్కృతిక, కళా రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారి సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరిస్తుందని, పి .జాకబ్ రాజు మాస్టారుకు ఈ సంస్థ 2023 సంవత్సరంనకు గాను గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసి సత్కరించిందని అన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చందు సుబ్బారావు , గౌరవ అధ్యక్షులు కంపర అప్పారావు, పురస్కార గ్రహీత పిట్ట జాకబ్ రాజు, పి ఆదినారాయణ, కంపర కనకరాజు, గంపల అప్పారావు, సింహాచలం నాయుడు, కోన వెంకట్రావు, కె నూక రాజేశ్వరరావు, టి రామారావు, ఎల్లపు రమణారావు, విజయ్ కుమార్ శర్మ, రాపిటి గంగనాయుడు మొదలగువారు ప్రసంగించారు. అనంతరం చిత్రకళలో విశిష్ట సేవలను అందించిన డాక్టర్ పిట్ట జాకబ్ రాజు కు స్థానిక ఎమ్మెల్యే గణబాబు మరియు కళా సేవాపీఠం సభ్యులు ఉగాది పురస్కారంతో ఘనంగా సత్కరించి, సన్మానించారు.

ప్రెషర్ బాంబు పేలి సిఎంఎఫ్ ప్లాటున్ అసిస్టెంట్ కమాండర్ మృతి

విశాలాంధ్ర-చింతూరు: చతిస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో సోమవారం ఉదయం ప్రెషర్ బాంబు పేలి సిఎ ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ మృతి చెందాడు. మిర్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటేపాల్ పోలీస్ క్యాంపు కిలోమీటర్ దూరంలో ఉన్న తిమినార్ గ్రామ సమీపంలో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణంలో ఏ ఆటంకం రాకుండా రక్షణగా చతిస్గడ్ ఆర్మడ్ ఫోర్స్ ను ప్రభుత్వం రంగం ల్లోకి దింపింది. సోమవారం ఉదయం గస్తికి వెళుతుండగా మావోయిస్టులు అమర్చిన ప్రసర్ బాంబు పేలి చత్తీస్గడ్ 19 వ కంపెనీ కి చెందిన చతిస్గడ్ ఆర్మడ్ ఫోర్స్ అసిస్టెంట్ కమాండర్ విజయ్ యాదవ్ మృతిచెందాడు. విజయ్‌యాదవ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బలియా జిల్లా రాజపూర్ గ్రామానికి చెందినవాడు. మృతి చెందిన విజయ యాదవ్ పార్థివ దేహాన్ని బైరన్ గడ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆచటి నుండి స్వగ్రామానికి తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి భూపేష్ బగైల్ దిగ్భ్రాంతి. అసిస్టెంట్ కమాండర్ మృతి చెందిన వార్తను తెలుసుకున్న ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు. శ్రద్ధాంజలి ఘటించారు. విజయ్ యాదవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి నీ, తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

కళ్యాణ మండపం నిర్మాణంకు వినతిపత్రం

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మ నాభనగర్లో గల కాపు కళ్యాణ మండపం నిర్మాణం గురించి గోపాలపట్నం కాపు, తెలగ, బలిజ సేవాసంఘం ఆధ్వర్యంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు సమక్షంలో విశాఖ డెయిరీ కార్యాలయం నందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆదారి ఆనంద్‌కుమార్ ను కలిసి కల్యాణ మండపం నిర్మాణం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ కళ్యాణ మండపం నిర్మాణం గురించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే కళ్యాణ మండపం నిర్మాణం జరిగేటట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. అలాగే బెహరా భాస్కరరావు మాట్లాడుతూ గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో కాపులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ఎప్పటినుంచో పూర్తికాలేని కళ్యాణ మండపం నిర్మాణం పూర్తిచేయాలని, కాపు కళ్యాణ మండపం పూర్తి అయితే కాపులకు సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గోపాలపట్నం కాపు, తెలగ, బలిజ సేవా సంఘం సభ్యులు కాపు నాయకులు పాల్గొన్నారు.

గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాలకు పిలుపు

ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు హేమంత్ కుమార్, బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి: చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుందా మని, అందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీకి నూతనంగా నియమించబడిన అధ్యక్ష, కార్యదర్శులు దురియా హేమంత్ కుమార్, పోతురాజు బాలయ్య అన్నారు. వారితో పాటు కోశాధికారి గా, ఆర్గనైజింగ్, మరియు ప్రధాన కార్యదర్శులు గా నియమితులైన పసుపులేటి వినాయకరావు, పెది రెడ్ల బేతాళుడు, తాటిపాకల రమేష్ లతో కలసి సోమవారం వారు మాట్లాడుతూ గ్రామంలో తరతరాలుగా భక్తుల కొంగు బంగారంగా, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి గా నిత్యం మన్య వాసులను కాచి కాపాడే దేవత ముత్యాలమ్మ అన్నారు. ఆ తల్లి ఉత్సవాన్ని కుల, మతాలకు అతీతంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ ఉత్సవ నిర్వహణ లో భాగస్వాములు కావాలన్నారు. కేవలం బాధ్యత నిర్వహణ కోసమే కమిటీ ఏర్పాటు అన్నారు. తమతో పాటు వివిధ రంగాలకు చెందిన మరో 40 మంది సభ్యులను ఏకగ్రీవంగా నియమించడం జరిగిందన్నారు. విరాళాల సేకరణ, కార్యక్రమ రూపకల్పన, ఉత్సవం విజయవంతానికి అందరూ కలసి రావాలని వారు పిలుపునిచ్చారు.

104 నూతన వాహనాలను ప్రారంభించిన మంత్రి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలో తారువ గ్రామం క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలు నాయుడు మాడుగుల,దేవరాపల్లి,కె.కోటపాడు మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించిన 104 అంబులెన్స్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముత్యాలు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యసేవలకు వైఎస్ ఆర్ హయాంలో ఉన్న వైభవం తిరిగి తీసుకొని వచ్చే దిశగా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గతంలో కన్న ఎక్కువగా అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజలకు నిర్దిష్ట సమయంలో మెరుగైన వైద్యసేవలు అందించాడం కోసం ఫ్యామిలీ ఫిజిషన్ సేవలు గ్రామాల్లో ఉండే విలేజ్ క్లినిక్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్.పి.పి కిలపర్తి భాస్కరరావు,కోటపాడు జెడ్.పి.టిసి అనురాధ, వైద్య అధికారి సుబ్రహ్మణ్యం,ఏమ్.పి.హెచ్.ఇ .ఓ రాజశేఖర్,టి.ఎస్.ఎన్ మూర్తి పాల్గొన్నారు.

గిరిజనులకు నష్టం కలిగించే తీర్మానాలు చేస్తే సహించేది లేదు

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, కేంద్ర కాఫీ బోర్డు వాణిజ్య విభాగం సభ్యుడు ప్రభాకర్

విశాలాంధ్ర-చింతపల్లి : అత్యంత విలువైన ఎస్టి జాబితాలో బోయ వాల్మీకులు, బెంతి ఓరియాలను చేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో తీర్మానం చేస్తుంటే గిరిజన శాసనసభ్యులు తరలించుకొని సంతకాలు చేయడం అత్యంత బాధాకరమైన విషయమని బిజెపి అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు, కేంద్ర కాఫీ బోర్డు వాణిజ్య విభాగం సభ్యుడు జైతి ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు గిరిజనులకు వ్యతిరేకంగా చట్టసభలలో తీర్మానాలు చేస్తుంటే వ్యతిరేకించకపోవడం దారుణం అన్నారు. 2024 ఎన్నికలలో ఓట్లు అడిగే ముందు బోయ వాల్మీకులు, బెంతి ఒరియాలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రజల ముందుకు రావాలని అన్నారు. గిరిజనుల చెంతకు వచ్చే ముందు బోయ వాల్మీకులు, బెంతి ఒరియాలకు ఎస్టీ జాబితా చేర్చాలన్న తీర్మానాన్ని శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి ముందు చించి, బోయ వాల్మీకులకు వ్యతిరేకంగా ఏడుగురు శాసనసభ్యులు తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ఆ పత్రాన్ని అధికారికంగా విడుదల చేయడమే కాకుండా ప్రతి గ్రామానికి పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజనుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అదేవిధంగా ఈ నెల 31న గిరిజన ఆంధ్రప్రదేశ్ మన్యం బంద్ కు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఆయన తెలిపారు.

తిరస్కరించిన దరఖాస్తులలో కారణాలు స్పష్టం చేయాలి : కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: స్పందన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తిరస్కరించిన దరఖాస్తులలో కారణాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ కూడా దరఖాస్తులను సేకరించారు. డిఆర్ఓ వెంకటరమణ వికలాంగుల వద్దకు వెళ్లి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈరోజు జరిగిన స్పందన కార్యక్రమానికి 175 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అందరూ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-మాకవరపాలెం : గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ కోరారు. సోమవారం మండలంలోని శెట్టిపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా బాలింతలు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సింహాచలం నాయుడు మృతికి కారణాలు తెలియజేయాలి..?

-పోలీస్ స్టేషన్ ముందు బంధువుల ఆందోళన

విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండల కేంద్రానికి చెందిన జామి సింహాచలం నాయుడు మృతికి కారణం అయిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో సోమవారం బంధువులు, గ్రామస్తులు దేవరాపల్లి పోలీసు స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అంతక ముందు రైవాడ అతిథి గృహం వద్ద నుండి పోలీసు స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ,తొమ్మిది రోజులు అయిన పోలీసులు సింహాచలంనాయుడు మృతి పై ఎటువంటి విచారణ జరపకపోవడం పై అగ్రహారం వ్యక్తం చేశారు. కొంత సేపు పోలీసులకు మృతుడి కుటుంబీకులు, బంధువులకు మధ్య వాగ్వాదం జరిగింది.అనంతరం సిఐ తాతారావు, కె. కోటపాడు ఎస్ఐ ధనుంజయ్ జోక్యం చేసుకొని వెంటనే విచారణ ప్రారంభిస్తామని, మృతిని కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. జామి సింహాచలం నాయుడు ఈనెల 19 తేదీ శారదానది ఒడ్డున చెట్టు కొమ్మకు ఉరి వేయబడి అనుమానాస్పద రీతిలో మృతి చెందిన విషయం తెలిసిందే, దీనిపైన పోలీసులు సమగ్రమైన దర్యాప్తు జరపకుండా టెక్నికల్ సమస్యలు సాకుగా చూపించి ప్రజల్లో మరింతగా అనుమానాలు రేకెత్తించే విధంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. చనిపోయిన రోజున ఎటువంటి ఫార్మాలిటీసులను చేయకుండానే తంతు ముగించి పోస్టుమార్టంకు తరలించి,తల్లికి కడసారిగా చూపు చూడకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.దోషులకు పోలీసులు కోమ్ముకాస్తూన్నారని వారు ఆరోపించారు. సింహాచలం నాయుడు మృతికి ప్రేమ వ్యవహారమే కారణం మని వారి కుటుంబ సభ్యులు ఒత్తులు కారణంగానే చనిపోయాడని తెలిపారు.దేవరాపల్లి మొత్తం ప్రజలు అందరు ముక్త కంఠంతో గోషిస్తున్నారు.అందులో ప్రత్యక్ష సాక్షులు ఐదుగురు స్టేట్ మెంట్ ఇచ్చిన, పోలీసులు ప్రజలను తప్పు ద్రోవ పట్టిస్తున్నారని వారు అగ్రహం వ్యక్తం చేశారు. సింహాచలం నాయుడు మృతి పై పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కేసులు నుండి దోషులను తప్పించడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని వారన్నారు. మృతికి కారణమైన వారిపై వెంటనే చర్యలు చేపట్టక పోతే జిల్లా ఎస్ పి కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న గవిరెడ్డి సింహాచలంనాయుడు, బండారు అప్పలనాయుడు సిహెచ్. భవాని, అక్కమ్మ, నమ్మి దేముళు ్ళ, జె.సన్నిబాబు, సిహెచ్.రమణ, చొక్కాకుల సన్నిబాబు, చొక్కాకుల దేముళ్ళు, అల్లు నరసింహమూర్తి, జామి పోతురాజు,అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల క్రితం నుంచే సరోజినీ ఎలియాస్ అమ్ము అనే అమ్మాయిని ప్రేమిస్తున్నాడని, మృతుడు సింహాచలం నాయుడు చాతి మీద అమ్ము అని పచ్చబొట్టు కూడా వేసుకున్నాడని, ఏడాది క్రితమే మృతుడికి ప్రియురాలి అన్న హెచ్చరించడం జరిగిందని, ఆ పిదప పెద్దల సమక్షంలో ఒప్పందం రాయించుకున్నారని, అలాగే మృతుడు చనిపోయే ముందు ఆ రాత్రి ఒంటిగంట 26 నిమిషాలకు రిప్ అని తన వాట్సాప్ లో స్టేటస్ పెట్టుకున్నాడని, నాయుడు బావ అనే వ్యక్తికి వాయిస్ మెసేజ్ పెట్టి, మాధవ్ రూ. 14 వేల రూపాయలు ఇవ్వాలని, అందులో రూ.10 వేలు డీజిల్ కు వాడుకున్నానని, జగనన్న కాలనీ డబ్బులు రావాలని, బైక్ బావ పేరున మార్పించాలని ఆ వాయిస్ మెసేజ్ లో తెలిపాడని, అలాగే సంధ్య అనే అమ్మాయికి ఫోన్ చేసి గ్యాలరీ పాస్వర్డ్ చెప్పగా నాకెందుకు చెబుతున్నావు అని ఆమె అడగ్గా ఫోటోలు చూడడానికి అని చెప్పాడని, సీఐ తాతారావు తెలిపారు. అలాగే ఈ కేసును ఇంచార్జ్ ఎస్ఐ రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారని, అలాగే తల్లి ఇచ్చిన రెండో ఫిర్యాదు పైన కూడా ఆ కోణంలో దర్యాప్తు చేపడుతున్నామని అన్నారు. ఆయన వెంట కె.కోటపాడు ఎస్ఐ ధనుంజయ్ ఉన్నారు.

గ్రీవెన్సు సెల్ కు దరఖాస్తులు వెల్లువ

విశాలాంధ్ర-దేవీపట్నం : రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాల్ లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఇతర ఉన్నత అధికారులతో కలిసి సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కు రంపచోడవరం డివిజన్ మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు అధికంగా అందాయని వాటికి పరిస్కారాలు సంబంధిత అధికారులు పంపడం జరుగుతుందని రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఐటీడీఏ ప్రాజెక్ట్ సూరజ్ గనోరే. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్.రంపచోడవరం ఐటీడీఏ ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీని వాసరావు ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఈవారం సుమారు 24 దరఖాస్తులు రావడం జరిగిందని అయన తెలిపారు. రాష్ట్రంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు అంటూ గిరిజన సంఘం. ఆదివాసి సంస్కృతి సంఘం దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజు .డియస్ శాస్త్రి.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. డేవిడ్ రాజు.నాగేశ్వరరావు. ఎండి యూసఫ్ ఏపిడి వెలుగు. ఎ. శ్రీనివాసరావు. జీసిసి డిఎం జి.పార్వతీశ్వరరావు. ఏడియం హెఓ డాక్టర్ అనూష.డాక్టర్ రాధిక. డాక్టర్ గోపిక.డాక్టర్ రాధిక. ఏరియా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ కల్పన. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు . సాయి సతీష్. దుర్గాప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సుస్థిర ఆదాయ కల్పనే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-యలమంచిలి/యలమంచిలి రూరల్: పట్టణ మున్సిపాలిటీలో,మండలంలో పులపర్తి గ్రామంలో సోమవారం నాడు వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడతలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి రాజు(కన్నబాబు) పాల్గొని లబ్ధిదారులకు రూ. 12.27 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెప్మా సి ఎమ్ ఎమ్ పద్మావతి, గ్రామీణంలో ఏ సి సత్యనారాయణలు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన సందేశాన్ని లబ్ధిదారులకు చదివి వినిపించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ పొదుపు సంఘాలకు ఇచ్చిన హామీని తమ ముఖ్యమంత్రి మాట తప్పని మడమ తిప్పని విధానం వలన నిలబెట్టుకున్నామన్నారు. ప్రభుత్వం సహకారం ద్వారా డ్వాక్రా సంఘాలు తిరిగి నిలబడ్డాయన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పిల్లా రమా కుమారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ పథకంపై అసత్య ఆరోపణలు, ప్రచారాలు చేయడం సమంజసం కాదని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేరుగా మహిళల ఖాతాల్లోకే నగదు వేస్తున్నారని కాబట్టి డ్వాక్రా అక్క చెల్లెమ్మలకే నిజాలు తెలుసన్నారు.అనంతరం మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ తేజ, ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, నాగేశ్వరరావు, గుప్తా, వైసిపి పట్టణ,రూరల్ అధ్యక్షులు ఎర్రయ్య దొర,త్రినాథ్ లు మాట్లాడు తూ రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల సంక్షేమం, స్వావలంభన, సాధికారతే ధ్యేయంగా ప్రతి అక్కచెల్లెమ్మను లక్షాధికారిని చేసే దిశగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్న విషయం ప్రతీ ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్యే కన్నబాబు రాజు కూడా తమకు ఎప్పుడూ పార్టీలకతీతం గా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే విధంగా చూడాలని చెప్తుంటారన్నారు. కార్యక్రమంలో మెప్మా పిడి సరోజిని,మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, వెలుగు ఏపీఎమ్ రాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపు గుప్తా, నాగేశ్వరరావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కౌన్సిలర్లు,సర్పంచ్ లు,ఎంపీటిసిలు, సచివాలయం కన్వీనర్ కర్రి శివ, వైసీపీ నాయకులు సేనాపతి రాము,గొర్లె వెంకట్,డాక్టర్ త్రినాథ్,కో-అప్షన్ సభ్యులు,పార్టీ నాయకులు,పట్టణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి వైయస్సార్ ఆసరా దోహదం

విశాలాంధ్ర -నాతవరం : మహిళల ఆర్థికాభివృద్ధికి వైయస్సార్ ఆసరా దోహదపడు తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేసుప్తున్న వైయస్సార్ ఆసరా పథఖం ద్వారా డ్వాక్రా పొదుపు సంఘాల సభ్యులకు మూడో విడత నిధుల జమ కార్యక్రమాన్ని సోమవారం నాతవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం మూడో విడత ఆసరా మొత్తాన్ని జమ చేయడం జరిగిందన్నారు. మహిళలను లక్షాధికారులను చేసే దిశగా పాలనలో మేలు జరుగుతోందన్నారు. నాతవరం మండలానికి సంబంధించి స్వయం సహాయక సంఘాలలో 14,421 మంది సబ్యులకు మూడవ విడత ఆసరా ద్వారా 9కోట్ల 49 లక్షల మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ మైనం నాగగోపి, జడ్పిటిసి కాపారపు అప్పలనర్స, వ్యవసాయ మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.నరసింగరావు, సహకార సంఘం అధ్యక్షులు గొర్లె వరహాల బాబు, వరహాలబాబు, యూత్ అధ్యక్షుడు బండారు నాయుడు, సర్పంచులు గొలగాని రాణి, వేముల సూర్యనారాయణ, మిరపల వెంకటరమణ, ఎంపిటిసిలు, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, తహశీల్దార్ కనకారావు డ్వాక్రా మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన సంఘం అధ్వర్యంలో వినూత్న నిరసన

విశాలాంధ్ర హుకుంపేట: బిసిఏ లో ఉన్న బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో కలపడం అంటే,మేకల మందలో సింహాల మందను కలపడం వంటిదేనని గిరిజన సంఘం మండల కార్యదర్శి టి కృష్ణారావు అన్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన తీర్మానానికి మద్దతు తెలుపుతూ సంతకాలు చేసిన గిరిజన శాసన సభ్యుల ఫోటోలకు సోమవారం గిరిజన సంఘం అధ్వర్యంలో పాలాభిషేకం చేసి వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణారా వు మాట్లాడుతూ, గిరిజనుల ఒట్లు తో గెలిచిన ఎమ్మెల్యేలు గిరిజన జాతిని ఉద్దరించాల్సింది పోయి, వారి మనుగడే ప్రశ్నార్ధకం చేసే తీర్మానాన్ని ఆమోదించడం అంటే గిరిజనులకు ద్రోహం చేయడమే త ప్ప మరొకటి కాదు అన్నారు. గిరిజ న శాసన సభ్యుల్లారా! మీ మీ పదవులకు రాజీనామా చేసి ఇతర కులాల్ని గిరిజన జాబితాలో చేర్పించటంపై జరుగు వేతిరేక ఉద్యమంలో పాల్గొనాలన్నారు. లేదా చరిత్రలో గిరిజన ద్రోహులుగా మిగిలి పోతరని ఆయన అన్నారు. అసెంబ్లీ తీర్మానానికి వ్యతిరేకిస్తూ ఈ నెల 31వ తారీకు న జరుగు రాష్ట్ర బంద్ రాజకీయాలకు అతీతంగా గిరిజనులందరూ స్వచ్ఛందంగా పాల్గొని బంద్ విజయవంతం చేయాలని ఆయన పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండలరావు, సీపీఎం మండల కార్యదర్శి వి.లక్ష్మణ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ జయప్రదం చేయండి



విశాలాంధ్ర-కుర్మన్నపాలెం: ఏప్రిల్ 5న కార్మిక కర్షక సంఘీభావ ర్యాలీ తో కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటానికి సిద్ధమవుతున్న కర్షక కార్మికవర్గం చలో ఢిల్లీతో ఢిల్లీ గద్దె దద్దరిల్లే విధంగా జయప్రదం చేయాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి పిలుపునిచ్చారు. అందులో భాగంగా నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ప్లాంట్ లోని స్టోర్ జంక్షన్ వద్ద "చలో ఢిల్లీ" గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ దేశ సంపద సృష్టికర్త అయినటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ అంధకారంలోకి నెట్టబడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రపంచం లోనే ప్రజల నమ్మకాన్ని, గౌరవాన్ని గెలుచుకున్న "ఎల్ఐసి" వంటి ప్రభుత్వ రంగ పరిశ్రమను అమ్మకానికి పెట్టారని ఆయన అన్నారు. అలాగే దేశంలో మొట్టమొదటిసారి సముద్రతీర ప్రాంతంలో నెలకొల్పిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని 100% వ్యూహా త్మక అమ్మకానికి పెట్టిందని ఆయన అన్నారు. దీనికి వ్యతిరేకంగా గడచిన 700 రోజులుగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఎ◌ా ఒ◌ా ట ◌ం చేస్తుందని ఆయన అన్నారు. స్టీల్ సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు నిత్యవసర వస్తువుల ధరలను ఆకాశాన్ని అంటడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. ఈ అంశాలపై ప్రశ్నించిన ప్రతిపక్షాలపై ప్రభుత్వ పరంగాను, భౌతిక దాడులకు దిగుతున్నారని అన్నారు. కనుక ఈ సమ యంలో కేంద్ర విధానాలపై ఐక్యపోరాటాలతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు గంగాధర్, డికృష్ణమూర్తి, కెవి సత్య నారాయణ, యు మరిడయ్య, బిఎన్ మధుసూదన్, దేముడు నాయుడు, బి.మహేష్, కె.సత్యనారాయణ, సూరిబాబు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, శంకర్రావు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధికసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

అసమర్థ సీఎం జగన్

- గంజాయి మద్యాంధ్రప్రదేశ్ గా ఏపీ..
- టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండిపాటు...

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : అసమర్థత సీఎం జగన్ రెడ్డి అని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె ఆంధ్రప్రదేశ్ ను అన్నపూర్ణ గా పిలిచేవారని, ఇప్పుడు గంజాయి ఆంధ్రప్రదేశ్ గా చెప్పుకుంటున్నారన్నారు. సైకో సీఎం జగన్ సీట్ లో కూర్చున్న తర్వాత ఆంధ్రప్రదేశ్ ను గంజాయి, హత్య, అత్యాచార ఆంధ్ర ప్రదేశ్ గా చెప్పుకుంటున్నారన్నారు. ప్రజలు ఎవరితో చెప్పుకోలేని పరిస్థితుల్లో వున్నారని, 2019కు ముందు గంజాయి పట్టుకున్న వారిని మీడియా ముందు చూపించేవారని, ఆర్థిక సంవత్సరంలో 2.6 లక్షల కేజీలు పట్టుకున్నరంటే గంజాయి ఎంత విచ్చల విడిగా రవాణా జరుగుతుందో అర్ధమౌతుందన్నారు. గంజాయి సాగును వైసిపి రాష్ట్ర పంటగా ప్రకటించారన్న అనుమానం వస్తుందన్నారు. స్కూల్, కాలేజ్, స్కూల్ చదువుతున్న అమ్మాయిల చేతుల్లో గంజాయి దొరుకుతుందని, చివరికి పవిత్రమైన తిరుమలలో కూడా గంజాయి దొరుకుతున్న దౌర్భాగ్య స్థితిలో ఈ రాష్ట్రం వుంది అని ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులు మద్దతుతో వచ్చిన టిటిడి ఉద్యోగులు మద్యం తాగుతూ దొరికారని, రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేష్, గంజాయి ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి సీఎం జగన్ ఒక్క ఛాన్స్ అడి గారా? అన్నారు. క్రిమినల్ రికార్డ్స్ లో నేరాల్లో ఆంధ్రప్రదేశ్ నంబర్ 1గా వుందని, మద్యం షాపుల్లో ఇంటర్, డిగ్రీ చదువుకున్నవారు యువత ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. జాబ్ క్యాలెండర్ లో యువతకు ఉద్యోగాలు అని చెప్తుంటే సిగ్గు వెయ్యడం లేదా? అన్నారు. ప్రభుత్వ వైఫల్యాల కోసం మాట్లాడితే మా పై పేటియమ్ కుక్కలను పంపిస్తాడని, మా దగ్గర నుంచి 4 ఎమ్మెల్యే లను లక్కున్నావ్ అని, ఇప్పుడు అదే మీ పార్టీ నలుగురు ఎమ్మెల్యేలతో ఒక ఎమ్మెల్సీ ని గెలిచామన్నారు. పేకాట క్లబ్బులు నడిపిన రాపాక 10 కోట్ల కోసం మాట్లాడుతున్నారని, మీకు 10 వేలు ఇస్తే చాలన్నారు. జబర్దస్త్ మేడం ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో పులివెందుల నియోజక వర్గం లో టీడీపీ, వైసిపి కి ఎన్నెన్ని ఓట్లు వచ్చాయో చూస్కోవాలని అనిత హితవు పలికారు. నలుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసిన వైసిపి, రఘు రామరాజు ను ఎందుకు సస్పెండ్ చెయ్యలేదన్నారు. మీరు చేసిన పనుల వలనే ప్రజ వ్యతిరేకత వచ్చిందని అనిత అన్నారు.

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా భూలోక నాయుడు

విశాలాంధ్ర-కశింకోట: జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి విజయనగరం జిల్లా ప్రదీప్ నగర్ రాష్ట్ర కార్యాలయంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు వియ్యపు భూలోక నాయుడు యాదవ్ కు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా మరో అదనపు బాధ్యతలు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు (వర్కింగ్) ఇనరపు శేఖర్ యాదవ్ చేతుల మీదుగా అప్పగించారు. విజయనగరం జిల్లా ప్రదీప్ నగర్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులను వివిధ విభాగాల కమిటీలను శనివారం ఆయన నియమించారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ కార్య కర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ యాదవ సంఘం విస్తృతంగా ఏర్పాటుచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభాధ్యక్షులుగా కారుకొండ వీరేంద్ర యాదవ్ వ్యవహరించారు. భూలోక నాయుడు మాట్లాడుతూ, తన పైన నమ్మకముంచి అదనంగా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించి నందుకు, జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్య క్షులు మేకల రాములు, జాతీయ ప్రధాన కార్యదర్శి మండెం సుభాష్ చంద్రబోస్ యాదవ్ వెన్నంటే ఉండి అహర్ని శలు జాతికోసం శ్రమిస్తున్న యువ నాయకుడు రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ యాదవ్‌కు, తనను ప్రతిపాదించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేంద్ర యాదవ్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల యాదవ్ ప్రతినిధులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్యంగా రాష్ట్ర మీడియా విభాగం అధ్యక్షులు సానబోయిన గోవింద్ యాదవ్ పాల్గొన్నారు.

యేలూరి ధర్మావతికి విశిష్ట వనిత పురస్కారం

విశాలాంధ్ర-ఆనందపురం: ఇటికాల వీరయ్య ప్రజాపతి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఆడిటోరియం శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తొలి తెలుగు రామాయణ కవయిత్రి మొల్లమాంబ జయంతి నిర్వహించారు ముఖ్య అతిథులుగా డాక్టర్ పూర్ణచంద్రరావు ఐపిఎస్, కేజీవి సరిత ఎస్పి ,అందులో భాగంగా, అనందపురం మండలం బోయపాలెం వాస్తవ్యులు యేలూరు ధర్మావతి మెమొంట్ తో పాటు విశిష్ట వనిత పురస్కారంతో ఘనంగా సత్కరించారు సాహిత్య కళ, సామాజిక, ఉద్యోగ, రాజకీయ, కుమ్మర, కుల, వృత్తి నైపుణ్యం, మొదలగు రంగాల్లో ప్రతిభ కనపర్చిన వారికి ఘనంగా సత్కారం చేశారు తన ప్రతిభకు గుర్తింపు వచ్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళా రత్న రాజ్ కుమార్ వడియార్, కె.రమేష్ రీజినల్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

పాటదారులు రింగ్ - పంచాయతీ ఆదాయానికి గండి

విశాలాంధ్ర-పాయకరావుపేట: పాటదారులు రింగ్ అయ్యి పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు. పంచాయతీ అధికారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉండగానే పంచాయతీ ఆదాయానికి గండి పడుతుంటే చూస్తూ ఊరుకుండ పోయారు. ఎస్సై జోగారావు ఉన్నప్పటికీ పాటాదారుల కంటే ఎక్కువ మంది పాటలో ఉండడం, రింగ్ కావడం ఆగలేదు. సోమవారం పాయకరావుపేట పంచాయతీ రోజువారి ఆశీలు, మాంసం కబేలా, చేపల మార్కెట్‌కు సంబంధించి ఆశీలు వసూలు చేసుకునేందుకు వేలంపాటలు సర్పంచ్ గారా ఉషశ్రీ, ఈఓపీఆర్‌డి సీహెచ్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ సమక్షంలో వేలంపాటలు నిర్వహించారు. రోజువారి ఆశీల పాటకు సంబంధించి కేవలం 12మంది మాత్రమే పాటలో పాల్గొనేందుకు ధరావత్తు చెల్లించగా 50మందికి పైగా పాటలో పాల్గొన్నారు. గత ఏడాది రింగ్ అయ్యి రూ. 6.30లక్షలకు పాట ఖరారు చేయగా, ఈఏడాది దేవుడి పాట రూ.7.50లక్షలు చెప్పి పాట ప్రారంభించారు. పాట ప్రారంభంలోనే అందరూ సాక్షిగా పాటదారులంతా ఇతరులతో బయటకు వెల్లి రింగ్ అయ్యారు. సుమారు అరగంట బయట చర్చలు జరిపి రూ.6.50లక్షలు అధికారులు నిర్ణయించిన అప్‌సెట్ ప్రైస్ తెలుసుకొని దాని కేవలం రూ.5వేలు పెంచి రూ.6.55లక్షలకు వేలంపాట నిలుపుదల చేశారు. రూ.6.55లక్షలకు పాటను అధికారులు ఖరారు చేశారు. అలాగే మిగిలిన పాటలు కొనసాగాయి. గత ఏడాది నిర్వహించిన వేలంపాట రింగ్ అయ్యి పంచాయతీ ఆదాయానికి గండి పడిందని పంచాయతీ పాలక వర్గ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తమకు తెలియకుండా పాలకవర్గం తీర్మానం లేకుండా వేలంపాట ఖరారు చేశారని అప్పట్లో సర్పంచ్‌తోసహా పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది కూడావేలంపాటలు రింగ్ కావడంతో పంచాయతీకి ఆదాయానికి తగ్గటంతోపాటు బయట రెండు లక్షలు చేతులు మారినట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు వేలంపాటలు రింగ్ కాకుండా, పంచాయతీకి ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పాటదారులు రింగ్ కావడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

890 కేజీలు గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-కశింకోట: గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్న రవాణా ఆగడం లేదు. ఆదివారం రాత్రి నర్సీపట్నం వైపు నుండి జాతీయ రహదారి పై అనకాపల్లి వైపు లారీలో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు స్థానిక ఎస్సై ఆదినారాయణ రెడ్డి, సిబ్బంది సహాయంతో కసింకోట జంక్షన్ లో %ూడీ 02 జజ% 8150 నెంబరు గల లారీని ఆపి తనిఖీ చేసారు.అయితే లారీలో బియ్యం బస్తాలు మాటున 30 గంజాయి బస్తాలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది.గంజాయి రవాణాపై లారీ డ్రైవర్ హరదేవ్ సింగ్ ను విచారించారు. అయితే గంజాయి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన గుప్తా అనే వ్యక్తి విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసి బీహార్, జార్కండ్, హర్యానా రాష్ట్రాలకు రవాణా చేసి అమ్ముతుంటారని అ క్రమంలో హర దేవ్ సింగ్ యొక్క లారీని కిరాయికి తీసుకుని బియ్యం బస్తాలు మాటున 890 కిలోల గంజాయిని రవాణా చేస్తుండగా పట్టుబడినట్లు చెప్పారు. ఈ గంజాయి రవాణాలో గుప్తా తో పాటు మరికొంతమంది పాత్ర కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించడం జరిగింది. ఈ కేసు ను అనకాపల్లి రూరల్ సీఐ ఏ రవికుమార్ దర్యాప్తు చేస్తున్నారు. ముద్దాయి అయిన హరదేవ్ సింగ్ ను రిమాండ్ నిమిత్తం అనకాపల్లి 12వ అడిషనల్ మెట్రోపోలిటెన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు.పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నామని ఎస్సై ఆదినారాయణ రెడ్డి మీడియా కు తెలిపారు.

పోలవరం నిర్వాసితుల గ్రామసభ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో రాజుపేట గ్రామం లో పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ గ్రామసభ సోమవారం సర్పంచ్ వి. శారద అధ్యక్షతన, ఎస్ డి సి జి లక్ష్మీపతి సమక్షంలో నిర్వహించటం జరిగింది. ఈ గ్రామ సభలో నిర్వాసిత కుటుంబాల పిడిఎఫ్ నమూనా వాలంటీర్ల కస్టర్ వైజ్ గా చదివి వినిపించడం జరిగింది. నిర్వాసిత కుటుంబాల పిడిఎఫ్ లో పేర్లు కానీ వారి యొక్క వివరములు తప్పుగ పడినచో రాజుపేట గ్రామ సచివాలయం పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో మార్పులు చేర్పులు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ ఎన్. శ్రీధర్ తెలియజేశారు. గ్రామసభలో స్థానిక తహసీల్దార్ మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కటఫ్ డేట్ 13 /11 /2022 అని నిర్ధారణ చేయబడిందని సభ ముఖంగా తెలియజేశారు. ఈ గ్రామ సభలో జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, పోలవరం మెంబర్ వి.గాంధీ బాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, పోలవరం చింతూరు రెవిన్యూ ఇన్స్పెక్టర్ యేసు బాబు, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు జీడి రైతాంగానికి అపారనష్టం

విశాలాంధ్ర-కొయ్యూరు :మన్యంలో ఇటీవల ఈదురుగాలితో కురుస్తున్న భారీ వర్షం రైతాంగానికి తీరని నష్టాన్ని మిగులుస్తోంది. అల్పపీడనం తుఫాను ప్రభావంతో గత వారంరోజులుగా మన్యవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం నెల్లిపూడి గ్రామంలో గత రెండు రోజులుగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పలువురు జీడిమామిడి రైతాంగానికి అపార నష్టాన్ని మిగిల్చింది. పలువురు గిరి రైతాంగానికి చెందిన జీడి మామిడి తోటలు వేళ్ళతో పాటు కూలిపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. పూత పిందే సమయంలో పంట చేతికి వచ్చే తరుణంలో ఈదురుగాలితో కూడిన వర్షానికి జీడి మామిడి తోటలు కూలిపోవడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చే సమయంలో పాడవడంతో అప్పులు ఎలా తీర్చాలో పాలు పోక నిద్ర పట్టడం లేదని, ప్రభుత్వం అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతాంగం కోరుతున్నారు. కాగా బాదిత రైతులను కొయ్యూరు మండల జనసేన నాయకులు బుజ్జి బాబు రాంప్రసాద్ తదితరులు పరామర్శించి ఓదార్చారు.

మినీ వ్యాన్ , బైక్ ఢీ.. ఇద్దరికీ తీవ్ర గాయాలు



విశాలాంధ్ర-మారేడుమిల్లి: అల్లూరి జిల్లా మారేడుమిల్లి శివారులో సోమవారం సాయంత్రం మారేడుమిల్లి మండలం డివి కోట గ్రామానికి చెందిన తుమ్ముడుమంగిరెడ్డి, కొడవటి లంక గ్రామానికి చెందిన కత్తుల శ్రీనివాస్ రెడ్డి మోటార్ బైక్ పై రంపచోడవరం వెళుతుండగా ఎదురుగా ఉల్లిపాయలోడుతో వస్తున్న మినీ వ్యాన్ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది విజయ్, ప్రవీణ్ అక్కడికి చేరుకుని గాయపడ్డ వ్యక్తులను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో శవయాత్ర



విశాలాంధ్ర-ఎటపాక : బోయ, వాల్మీకి, బెంతు ఒరియా కులాలను కలుపుతూ అసెంబ్లీ లో తీర్మానం చేయడానికి నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ శేవయాత్ర చేసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఎటపాక మండల కేంద్రం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మైదాన ప్రాంత గిరిజనేతర కులాలను ఎస్టి జాబితాలో చేర్చాలని, అసెంబ్లీ లో తీర్మానం చేయడాని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో శవయాత్ర చేసి రోడ్డుమీద రాస్తారోకో చేశారు. సందర్భంగా బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒకపక్క విశాఖ మన్యంలో బాక్సైట్ తవ్వకాల పేరుతో ఆదివాసుల సంపద దోచుకుంటున్నారు . పోలవరం పేరుతో ఆదివాసీలను జల సమాధి చేస్తున్నారు ,మరోపక్క ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగులకు సంబంధించిన గుండెకాయ లాంటి జీవో నెంబర్ 3 ను రద్దు చేసిన ఈ ప్రభుత్వం మాట్లాడకుండా ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేసింది. కొత్త కులాలను కలుపుతూ చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుంజమల్లేష్, కొంద్రు నరసింహారావు సున్నం ప్రశాంత్ గుండి లక్ష్మణ్ గుండిలక్ష్మి కాక రాధా పాల్గొన్నారు.

గిరిజన చట్టాలను కాలరాస్తున్న వైకాపా ని తరిమికొడదాం

బోయ వాల్మీకులు, బెంతి ఒరియలకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి

అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు

విశాలాంధ్ర-చింతపల్లి: గిరిజన చట్టాలు, హక్కులను కాలరాస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు గిరిజనులందరూ ముక్తకంఠంతో ముందుకు వచ్చి ఉద్యమించాలని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు), జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర సూరిబాబు లు అన్నారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయం నుంచి హనుమాన్ జంక్షన్, రంగా సెంటర్ మీదుగా పాత బస్టాండ్ కూడలి వరకు బోయ వాల్మీకులు, బెంతి ఒరియాలను గిరిజన కులాలలో కలిపి గిరిజనులకు అన్యాయం చేయడం పై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన చట్టాలు, హక్కులను చట్టసభల సాక్షిగా కాలరాస్తుంటే, గిరిజన ప్రజా ప్రతినిధులు నిద్రపోతున్నారా, అని వారు ప్రశ్నించారు. గిరిజన చట్టాలు, హక్కులను పట్టించుకోని గిరిజన ప్రజా ప్రతినిధులు వారి పదవులకు వెంటనే రాజీనామా చేయాలని, బోయ వాల్మీకులు, బెంతి ఓరియాలను గిరిజన కులాల జాబితాలో చేర్చే తీర్మానాన్ని వ్యతిరేకించి ఆ ప్రతులను శాసనసభ ఆవరణంలో దగ్ధం చేయాలనీ నినాదాలు చేశారు. బోయ వాల్మీకులు, బెంతీ ఓరియాలను గిరిజన కులాల జాబితాలో చేర్చడం వలన గిరిజనులకు వర్తించే రిజర్వేషన్లు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్మానాన్ని తక్షణం ఉపసంహరించుకోకపోతే గిరిజనులందరినీ ఏక తాటిపైకి తీసుకువచ్చి మన్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అదే విధంగా ఈనెల 31న నిర్వహించ తలపెట్టిన మన్యం బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందనీ, గిరిజనులు చేపట్టే ప్రతి ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ ముందుండి ఉద్యమం నడిపిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లకే వెంకటరమణ, కుడుము సారి ఎంపీటీసీ సభ్యురాలు పార్వతి, తాజంగి మాజీ సర్పంచ్ పెనుమాల కాంతమ్మ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మర్రి గురుమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగిన కృష్ణ పడాల్, యువజన అధ్యక్షులు రీమల రాజేష్, జీకే వీధి మండల అధ్యక్షుడు కిలో చిరంజీవి, పాంగి శ్రీనుబాబు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బ్యాట్మెంటెన్ పోటీలకు జగన్నాథ్

విశాలాంధ్ర-పాయకరావుపేట రూరల్: దక్షిణ కొరియాలో మే, జూన్ నెలల్లో జరగనున్న అంతర్జాతీయ బ్యాట్మెంటెన్ పోటీలకు పాయకరావుపేట, బృందా వనం కాలనీకి చెందిన పడాల జగన్నాథ్ ఎంపికయ్యారు. గోవాలో జరిగిన 45ప్లస్ బ్యాట్మెంటెన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించి అంతర్జాతీయ పోటీలకు జగన్నాథ్ అర్హత సాధించాడు. ఈసందర్భంగా జగన్నాథ్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

బైక్ దొంగ అరెస్టు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి:గత గురు వారం స్థానిక ఆర్&బి అదితి గృహం వద్ద తాను పోలీసునని నమ్మించి ఒక వ్యక్తి దగ్గరనుండి బైక్ ఎత్తుకెల్లిన వ్యక్తిని రాజవొమ్మంగి పోలీసులు ఆదివారం గ్రామ శివారున అదుపులోకి తీసుకుని వాహనం స్వాధీనం చేసుకున్నారు,ఎస్ ఐ టిజిఎన్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారంతో ముద్దాయిని అదుపులోకి తీసుకున్నామని,వెలుగుల వెంకటరమణ అను ఇతను శంఖవారం మండలం వేలంగి గ్రామానికి చెందిన వాడని,కేసు నమోదు చేసి రీమాండు నిమిత్తం రంపచోడవరం తరలించామని తెలిపారు. ఇతని పై కాకినాడ,నక్కవల్లి,శ్రీకాకుళం, సత్తెనపల్లి,ఏలూరు,పోలీస్ స్టేషన్లలో పలు నెరలపై కేసులు నమోదయ్యినట్లు తెలిపారు.